

# అభివృద్ధిలో తుర్కయంజాల్ నెంబర్‌వన్.

**-.2.41కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.**

**- సి.ఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధులు:రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి.**

తుర్కయంజాల్,జనవరి 04,(శాసన సభ ):
తుర్కయంజాల్‌ను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి లోని కోహెడ, బ్రాహ్మణపల్లిలో సుమారు రూ. 2.41కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ అనురాధతో కలిసి రాంరెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుంచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, రంగా రెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురా లు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్,టి. పి. సి. సి సభ్యులు,కౌన్సిలర్ కాకుమాన్ సునీల్,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్



కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, కొండ్రు మల్లేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), మేతరి అనురాధ దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన - ఎమ్మెల్యే

చండూర్ జనవరి 4 (శాసనసభ న్యూస్): మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చండూరు పట్టణ 7వార్డుకు చెందిన మహ్మద్ యూసుఫ్ కి 2,50,000 ఎల్ ఓ సి ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా వారి కుమారుడు నదీమ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ ,ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పల్లెవెంకన్న, ఇరిగి వెంకటేష్ పాల్గొన్నారు జరిగింది.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను నిలబెట్టుకోండి





**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- ప్రమాదాల బారినబడి యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు మోటార్ సైకిళ్లు ఆపి వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ**

**-సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా వాహనదారులకు 300 హెల్మెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**- మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతపై బైకులపై అవగాహన ర్యాలీ**

చండూర్ జనవరి 4 (శాసనసభ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి మాసమంతా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పోలీస్ శాఖ, స్థానిక నాయకులతో కలిసి వాహనదారులకు 300 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం నుండి హెల్మెట్ ధరించి మునుగోడు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మునుగోడు పట్టణంలో హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారులను ఆపి తానే స్వయంగా హెలిమెంట్ తొడిగారు. ప్రమాదాల బారిన పడి యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఉపాధి నిమిత్తం మునుగోడు పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో చాలా జాగ్రత్తగా ప్రయాణం సాగేలా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనదారున్ని కోరారు. రాబోయే రోజుల్లో రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

# పెట్రోల్ బంకులో ట్రాక్టర్‌కి డీజిల్ కొట్టిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూర్ జనవరి 4 (శాసనసభ న్యూస్):
మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఫిల్లింగ్ స్టేషన్( పెట్రోల్ బంక్) ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా స్వయంగా ట్రాక్టర్లో డీజిల్ నింపారు. దీంతో అక్కడ ఉన్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

## సమయ పాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై అనార్హత వేటు వేయాలనీ ఎంఎల్ఏకి వినతి పత్రం ఇచ్చిన :-కొమ్ము గణేష్

చండూర్ జనవరి 4 (శాసనసభ న్యూస్):
ప్రభుత్వ ఉపాధ్యాయులు తగిన సమయానికి రాక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు బడి పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు రావడానికి ఇష్టపడటం లేదు. ఉన్న ఉపాధ్యాయులు సరైన రీతిలో బోధించడం లేదని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ వ్యాఖ్యానించారు. బడి పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయానికి రాని వారిపై అనార్హత వేటు వేయాలని కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు. కొండాపురం గ్రామంలో ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# సమాజంలో పత్రికలు చాలా కీలకమైనవి

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**-ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ క్యాలెండర్ ఆవిష్కరణ**



యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 04):. సమాజంలో పత్రికలు జర్నలిస్టులు చాలా కీలకంగా పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదులో తిరుమల హిల్స్ లో ఎమ్మెల్యేను, కాంగ్రెస్ యువజన నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ నూతన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రంగారెడ్డి చేతుల మీదుగా శాసనసభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాస్, సేవాద ల్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, నియోజకవర్గ శామ్, మండల అధ్యక్షులు పూజారి రాకేష్, కుమార్, మాజీ ఎంపిటిసి కే యాదయ్య, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, సప్పవత్ కిషన్ నాయక్, అశోక్, ఆనంద్, మధుసూదన్, నరసింహ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంతం బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

**-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 4
చింత పల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి స్వగృహంలో దొంతం బుచ్చమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీలు భవాని పవన్ కుమార్,మాజీ ఎంపీపీ రవి నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్,మాస భాస్కర్,జంగేడి నర్సింహా యాదవ్,మాజి వైస్ ఎంపీపీ శత్రజ్ఞ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకలి వెంకటయ్య గౌడ్, కోశాధికారి కొండల్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజి ఎంపీటీసీ వెంకట్ నర్సింహ్మా రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్,మాజి సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, జితేందర్ రెడ్డి,జంగయ్య,దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల కోసం పనిచేసే శాసనసభ దినపత్రిక

**-యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ**

**-సీఐ ఏ నరసింహారావు**

యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 04):. నిత్యం ప్రజల కోసం పనిచేసే శాసనసభ దినపత్రిక అని యాచారం సీఐ ఏ నరసింహారావు అన్నారు. శనివారం యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శాసనసభ క్యాలెండర్ ను సిఐ నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. పత్రికలు ప్రజా సమస్యల పైన వెలికితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, సప్పవత్ కిషన్ నాయక్, కానిస్టేబుల్ రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు పరిశీలన

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 4 ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 1,20 వ వార్డ్ లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. 75 లక్షల రూపాయలతో,అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతుండగా శనివారం నాడు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ రవీందర్ సాగర్,కౌన్సిలర్ మహమ్మద్ సుల్తానా బేగం మక్బూల్, ఏఈ.గుణాకర్, తోపాటు రాఘవేందర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నిజాయితీకి నిలువుటద్దం శాసనసభ తెలుగు దినపత్రిక

ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 4
సంచలన కథనాలతో ప్రజలకు సమగ్ర సమాచారం అందిస్తున్న తెలంగాణ శాసనసభ న్యూస్ దినపత్రిక 2025 కాలమాని ఆవిష్కరణ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆదిబట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నిజాయితీకి నిలువుటద్దంగా శాసనసభ కథనాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాగద్వేషాలకు అతీతంగా కథనాలు ఇస్తూ ప్రజలకు చేరువైందని, మున్ముందు కూడా ప్రజల పక్షాన శాసనసభ నిలవాలని ఆయన అభిలాషించారు. పత్రిక నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ వాస్తవానికి దగ్గరగా వార్తలు ఇస్తూ అన్ని వర్గాల మన్ననలను పొందిందని డివిజన్ లోనే కాక రాష్ట్రం మొత్తం విస్తరించాలని ఆకాంక్షించారు

